క్లుప్తంగా

నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

రామచంద్రపురం: పురపాలక సంఘం కార్యాలయం సమావేశపు మందిరంలో సోమవారం మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాభివృద్ధికి దోహదం

కపిలేశ్వరపురం: అంగర గ్రామాభివృద్ధి ప్రోత్సాహకుడు చేకూరి వీరవెంకట నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారని పలువురు కొనియాడారు. వృద్ధాప్యంతో ఇటీవల మృతి చెందిన చేకూరికి అంగర, పడమర ఖండ్రిక గ్రామాల సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, మాజీ సర్పంచ్ సంకాబత్తుల స్వామికాపు సంతాపాన్ని తెలియజేశారు.

నేడు గృహ సారథుల సమావేశం

రాయవరం: చెల్లూరులో సోమవారం గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ నౌడు వెంకటరమణ తెలిపారు. చెల్లూరు గ్రామ సచివాలయం –1 ఎదురుగా ఉన్న రైతు భవనంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని పసలపూడి, చెల్లూరు, మాచవరం, కురకాళ్లపల్లి, వెంటూరు, కూర్మాపురం గ్రామాల పరిధిలోని గృహసారథులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఎంపీపీ కోరారు.

దివ్యాంగుల పింఛన్‌ను పెంచాలి

మండపేట: దివ్యాంగులకు ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్ సాయాన్ని రూ.6000 పెంచాలని మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకుడు దూలి జయరాజు కోరారు. మారేడుబాక మావుళ్లమ్మ ఆలయం వద్ద దివ్యాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు షేక్‌నబీ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో జయరాజు పాల్గొన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.3వేల సాయం సరిపోవడంలేదని, ఇది రూ.6వేల పెంచడంతో పాటు 35 కిలోల బియ్యాన్ని అందజేయాలని కోరారు.

విగ్రహాల ఊరేగింపు



లొల్ల గ్రామంలో విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

రాయవరం: లొల్ల గ్రామంలో శ్రీలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరాస్వామి వారి విగ్రహాలను ఆదివారం ప్రత్యేక వాహనంలో ఊరేగించారు. ఈ నెల 18న బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో ఈ విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ నేపథ్యంలో భక్త సంఘం ఆధ్వర్యంలో విగ్రహాలను ఊరేగించారు. భక్తులు దారిపొడవునా పసుపునీళ్లు చల్లి, హారతులు పట్టారు.

ఎమ్మెల్సీని కలిసిన శ్రీనివాసరావు



ఎమ్మెల్సీ తోటను కలిసిన వెంకటేశ్వరరావు

మండపేట: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుర్ర వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్సీ తోట అభినందించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుబంధ కమిటీలు సమైక్యంగా పని చేయాలని సూచించారు. ఆయన వెంట ఎరుకుల సంఘం నాయకులు ఉన్నారు.

దివ్యాంగులకు సహకారం



సరుకులు అందించిన సత్య సొధ ఫౌండేషన్

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ శుభాష్ పేటకు చెందిన దివ్యాంగులు, పెంటపాటి శ్రీను, పద్మ దంపతుల కుమారుడు, కుమార్తెలు ఆనందకుమార్, వందనలకు రావులపాలెంకు చెందిన సత్య సొధ ఫౌండేషన్ ఏడాది పాటు నిత్యావసర సరుకులు అందించి సహకరిస్తామని తెలియజేశారు. ఆదివారం వారు బాధిత కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు అందజేశారు. సంస్థ వైస్ చైర్మన్ చెల్లుబోయిన సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ చెల్లుబోయిన సుగుణ, టీమ్ సభ్యులు గుత్తుల శ్రీనివాస్, పట్నాల శ్రీనివాస్, టి.వీరపావని, అనుసూరి భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

ఆత్రేయపురం: స్థానిక మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో 1983–84లో పదోతరగతి, కాలేజీలో కలిసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అదే హైస్కూల్‌లో సమావేశమయ్యారు. సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్న ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఎందరికో ఆదర్శప్రాయమైంది. ఆనాటి విద్యార్థులు తమ మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ

- మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ
- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- వైఎస్సార్‌కు ఘన నివాళి



రామచంద్రపురంలో మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి వేణు

రామచంద్రపురం: ప్రజల హృదయాలు గెలిచిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని, ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ వేడుకలను రామచంద్రపురం నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడల పార్టీ జెండాను కార్యకర్తలు, నాయకులు ఎగుర వేసి కేక్ కట్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి మంత్రి వేణు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు పంచారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ యజ్ఞం చేస్తున్నారని మంత్రి అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు మేర్నీడి వెంకటేశ్వరరావు, వి.సుబ్బారావు, ఎంపీపీలు అంబటి భవానీ, పంపన పద్మావతి, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, పార్టీ పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నియోజకవర్గంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్ మండలంలో..

రామచంద్రపురం రూరల్: మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ అంబటి భవాని, వైఎస్ ఎంపీపీలు నరాల రాజ్యలక్ష్మి, శాకా బాబీ, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్మన్లు, చేనేత సహకార సంఘాల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వేడుకలు నిర్వహించారు. గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ద్రాక్షారామలో జరిగిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరం మండలంలో...

కె.గంగవరం: మండల పరిధిలోని పామర్రు, యండగండి, దంగేరు, బాలాంత్రం, పాణింగపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కె.గంగవరం బీసీ కాలనీ వద్ద గల దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి డీసీయంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటి సభ్యులు బత్తుల అప్పారావు, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు తోకల శ్రీను, పిల్లి దుర్గాప్రసాద్, వాసంశెట్టి సూరిబాబు, కొప్పిశెట్టి రమణ, సొసైటి అధ్యక్షులు వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

కాజులూరు మండలంలో

కాజులూరు: మండలంంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు పాల్గొన్నారు. గొల్లపాలెంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబురావు ఆధ్వర్యంలోనూ, తణుకువాడలో పీఏసీఎస్ చైర్మన్ పితాని సుబ్రహ్మణ్యం, మంజేరులో పీఏసీఎస్ చైర్మన్ గండి కిశోర్ ఆధ్వర్యంలోనూ నాయకులు మహనేత వైఎస్సార్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల సేవాదళ్ కన్వీనర్ టేకుమూడి దుర్గారావు, పిఏసిఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, తోట కృష్ణ, మాత నాగరాజు, బాను, దండంగి చిన్నారావు, యాళ్ళ సత్తిబాబు, ఈశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయవరం మండలంలో..

రాయవరం: మండలంలోని రాయవరం, పసలపూడి గ్రామాల్లో జరిగిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీ, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు వెంకటరెడ్డి, ఎంపీపీ నౌడు వెంకటరమణ తదితరులు హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఉప సర్పంచ్ బొడ్డు శ్రీను, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి, కేవీఆర్ ఆస్పత్రి అధినేత డాక్టర్ తేతల నవీన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ సిరిపురపు,వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కొవ్వూరి త్రినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో...

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర, కపిలేశ్వరపురం, పడమర ఖండ్రిక, వడ్లమూరు, అచ్యుతాపురం, వెదురుమూడి, నేలటూరు, తాతపూడి, వల్లూరు, నిడసనమెట్ట, కాలేరు, నల్లూరు, టేకి, మాచర, కోరుమిల్లి, వాకతిప్ప, నాగులచెరువు, అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ కార్యక్రమాలు సందడిగా సాగాయి. జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చుండ్రు చిట్టిబాబు పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సాకా శ్రీనివాస్, గుణ్ణం భాను ప్రసాద్, సర్పంచ్‌ల సమాఖ్య నియోజకవర్గ కన్వీనర్ వీధి వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ద్రాక్షారామలో మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



అంగరలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ అబ్బు నాయకులు



రాయవరంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీ, ఎంపీపీ వెంకటరమణ తదితరులు



గొల్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



దివంగత నేత రాజేశఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు

ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నాం

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



మండపేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్సీ తోట, చైర్‌పర్సన్ దుర్గారాణి తదితరులు

మండపేట: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించిన వైఎస్సార్ సీపీ ప్రజాభిమానంతో రాష్ట్రంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా నిలించిందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రాజారత్న సెంటర్‌లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్సీ తోట ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో వైఎస్సార్ సీపీ ప్రస్థానం ప్రత్యేకమైందన, పార్టీని సరికొత్త రాజకీయ విధానాలతో నడిపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సీఎంగా ఆయన అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్‌సీపీ జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, రెడ్డి రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కుడిపూడి భవాని ప్రసంగించారు. తొలుత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ తోట పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్‌కట్ చేసి అందరికి స్వీట్లు పంచారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, విప్ పోతంశెట్టి ప్రసాద్, సొసైటీ చైర్మన్ కుక్కల రామారావు, కార్పొరేషన్ డైరెక్టర్లు మీగడ శ్రీనివాస్, ఆలీఖాన్ బాబా, రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు, జేసీఎస్ కన్వీనర్ వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో...

ఎమ్మెల్సీ తోట పిలుపు మేరకు మండల గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దిన్సోవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. దివంగత నేత వైఎస్ విగ్రహాలకు నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అర్తమూరులో సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఏడిదలో పార్టీ నేత పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యురాలు కుడిపూడి భవాని, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరిబాబు పాల్గొన్నారు. కేశవరంలో పార్టీ రాష్ట్ర నేత దూలం వెంకన్నబాబు ఆధ్వర్యంలోను, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలోను వేడుకలు జరిగాయి. జేసీఎస్ కన్వీనర్ బందెల సాయిరాం, కొప్పిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ద్వారపూడిలో ఉప సర్పంచ్ తులా శేషారావు, పార్టీ నాయకులు సత్తి సత్తిబాబు, చిక్కాల శ్రీనివాస్, నామాల పెదవెంకన్న, జిల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు. మెర్నిపాడులో సర్పంచ్ గారపాటి సౌజన్య, పార్టీనేత అశోక్ కుమార్ దంపతులు, పాలతోడులో సర్పంచ్ పిల్లా వెంకటలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అరవరాజు దంపతుల ఆధ్వర్యంలో, మారేడుబాకలో సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, వై.సీతానగరంలో ఉప సర్పంచ్ వరదా చక్రవర్తి, జెడ్ మేడపాడులో గ్రామ కమిటీ అధ్యక్షుడు తోరం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు దేవు నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- మంత్రి చెల్లుబోయిన వేణు
- సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన వేణు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దుర్గారాణి

కె.గంగవరం: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు ప్రజల్లోనికి తీసుకువెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరంలో ఆదివారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కరోనా లాంటి కష్ట కాలంలో కూడా నవరత్న పథకాలను అమలు చేసి ప్రజలను ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటికీ లబ్ధిచేకూరిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. రాజానగరం పార్టీ పరిశీలకులు, మాజీ ఎంపీపీ వట్టికూటి రాజశేఖర్, డీసీయంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ పండు గోవిందరాజు, ఎంపీపీ పంపన నాగమణి, జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మి, వైస్ ఎంపీపీలు నీతిపూడి మధుబాల, దూడల నాగేశ్వరావు, సర్పంచ్ కోటి లక్ష్మనరసమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ తోకల శ్రీను, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి వారధి కావాలి

మండపేట: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి వారధులుగా కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆదివారం రాత్రి 20వ వార్డు గొల్లపుంత కాలనీకి చెందిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో చైర్‌పర్సన్ దుర్గారాణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల చెంతకు చేర్చుతున్నారన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేస్తున్న కృషి, ప్రభుత్వ పని తీరును వివరించడంతోపాటు, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని చైర్‌పర్సన్ దుర్గారాణి సూచించారు. పార్టీ నేత కొమ్ము రాంబాబు, జేసీఎస్ కన్వీనర్ వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్ నిజాయితీ



అంగర పోలీస్ స్టేషన్‌లో ల్యాప్‌టాప్‌లను అందజేస్తున్న నాగబాబు

కపిలేశ్వరపురం: రోడ్డుపై దొరికిన రెండు ల్యాప్‌టాప్‌లున్న బ్యాగ్‌ను బాధితుడికి అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు ఆలమూరు మండలం సంధిపూడికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ తోరాటి నాగబాబు. ఈనెల 11న నాగబాబు కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి నుంచి ఇటుకల లోడుతో ట్రాక్టర్‌పై ద్రాక్షారామ వెళ్లాడు. దారి మధ్యలో పడి ఉన్న బ్యాగ్‌ను తీసి చూడగా అందులో రెండు ల్యాప్‌టాప్‌లున్నాయి. వెంటనే అంగర పోలీసులకు బ్యాగ్‌ను అప్పగించాడు. ఆ బ్యాగ్ హైదరాబాద్‌కు చెందిన చిట్టూరి రజినికాంత్‌దిగా పోలీసులు నిర్ధారించారు. అంగర పోలీసు స్టేషన్‌లో ఎస్సై జి.చంటి సమక్షంలో ల్యాప్‌టాప్‌లను డ్రైవర్ నాగబాబు చేతుల మీదుగా రజినీకాంత్‌కు అప్పగించారు. డ్రైవర్ నాగబాబును బాధితుడు, పోలీసులు అభినందించారు.

నేడు మండపేటలో గడప గడపకూ

మండపేట: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోమవారం పట్టణంలోని 25వ వార్డులో పర్యటించనున్నట్టు పార్టీ కార్యాలయ కార్యదర్శి టపా పుల్లేశ్వరరావు తెలిపారు. సైదిల్‌పేట రామాలయం వద్ద నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు మొదలయ్యే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పుల్లేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

అవగాహనతోనే ఆక్వా సాగులో అధిక దిగుబడి



గొల్లపాలెంలో ఆక్వా చెరువులను పరిశీలిస్తున్న మురళీమోహన్, విద్యార్థులు, రైతులు

కాజులూరు: అవగాహనతో వ్యవహరించినప్పుడే ఆక్వా సాగులో రైతులు అధిక దిగుబడి సాధించగలరని కాకినాడ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి మురళీమోహన్ పి.అందే అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు రైతులు, విద్యార్థులు కాకినాడ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్‌లో రొయ్యలు, చేపల సాగుపై శిక్షణ పొందుతున్నారు. వీరంతా క్షేత్రస్థాయి చెరువుల పరిశీలనలో భాగంగా ఆదివారం గొల్లపాలెం వచ్చారు. ఈ ఏడాది జాతీయ ఉత్తమ ఆక్వా రైతుగా అవార్డు పొందిన గ్రామంలో తాడి వీరవెంకటరెడ్డి(వాసురెడ్డి)కి చెందిన రొయ్యల చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ పి అందే మాట్లాడుతూ కోస్తా తీరంలో ఆక్వా సాగు రోజురోజుకీ విస్తరిస్తోందన్నారు. అయితే టెక్నీషియన్ల కొరత కారణంగా రైతులకు సరైన సూచనలు సలహాలు అందక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయాన్ని పరిగణనలోనికి తీసుకున్న కేంద్ర మత్స్యశాఖ కాకినాడలోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్‌లలో ఇటీవల టెక్నీషియన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడంతోపాటు విద్యార్థులకు, రైతులకు వృత్తి పరమైన శిక్షణను ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆక్వా టెక్నీషియన్ వీరవల్లి గణపతి, సూపర్‌వైజర్ కేజేఎస్ఆర్ ఆంజనేయులు, సిబ్బంది వాసంశెట్టి కొండయ్య, కొఠాని రమేష్, అనాల కాశి, గుర్రం సతీష్, అణసూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ విద్యార్థుల ప్రతిభ

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కుంగ్‌ఫూ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు. ఇటీవల విజయవాడలో జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలు జరిగాయి. మార్షల్ ఆర్ట్స్ జిల్లా అధ్యక్షుడు టి.అబ్బులు ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని అవార్డులు సాధించారు. ఆ విద్యార్థులను మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు అభినందించారు. బాలికలందరూ చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని ఆకాంక్షించారు.

శ్రీరామ సప్తాహం ప్రారంభం

ఆలమూరు: మండలంలోని సంధిపూడిలోని రామాలయం వద్ద ఆదివారం శ్రీరామ సప్తాహ తొమ్మిదో మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 12 నుంచి 17 వరకూ నిర్వహించే ఈ సప్తాహంలో కోస్తా జిల్లాల్లో ప్రసిద్ధి గాంచిన భజన కళాకారులు పాల్గొని శ్రావ్యమైన భక్తి కీర్తనలు ఆలపిస్తున్నారు. తొలుత దేవతామూర్తుల విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం పూజలను ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. నిర్వహించిన పవళింపు సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

అన్నసమారాధనకు విరాళం

మామిడికుదురు: అప్పనపల్లిలో వేంచేసిన బాల బాలాజీ స్వామి వారి ఆలయంలో నిర్వహించే అన్నదానానికి అమలాపురానికి చెందిన కోరుప్రోలు సత్యశ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి నాగ సూర్యకాంతం రూ.11,116 ఆదివారం విరాళం అందజేశారు. మార్చి 12న పుట్టినరోజును పురస్కరించుకుని ప్రతి ఏటా స్వామి వారి శాశ్వత నిత అన్నదాన ట్రస్ట్‌కు విరాళంగా అందించారని ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఈఓ ఎంకేటీ నాగవరప్రసాద్ చెప్పారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, లడ్డూ ప్రసాదాన్ని నాగ సూర్యకాంతంకు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీను, కొమ్ముల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

అనారోగ్య బాధితుడికి చేయూత

రావులపాలెం: కొంతకాలంగా కిడ్నీ, లివర్ వ్యాధితో బాధపడుతున్న కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామానికి చెందిన కామిశెట్టి ఆది సత్యనారాయణకు స్థానిక కాశీఅన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు ఆదివారం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు.